మార్పు కోసం ...

మరో ఉదయం

T GU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంప్రదించండి
సెల్:9154842842

బిజెపి సకలజనుల సౌభాగ్య నినాదం పేరుతో

మేనిఫెస్టో ప్రకటన

పది అంశాలతో కార్యాచరణ విడుదల

పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని హామీ

ఆరు నెలలకోమారు ఉద్యోగాల కల్పన

మహిళలు, నిరుద్యోగులు, రైతులకు

మేలు చేకూరేలా పలు హామీలు

పార్టీ కార్యాలయలంలో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

తెలంగాణలో జోరుగా ప్రచారం చేపట్టిన అమిత్ షా

2లో

బిఆర్ఎస్ గెలుపుతోనే

అభివృద్ధి సాధ్యం

తెలంగాణ బతుకు గతంలో బచ్చన్నపేట చెరువు

చేర్యాల చైతన్యం ఉన్న గడ్డ

రెవన్యూ డివిజన్, ఇంజనీరింగ్

కాలేజీ ఏర్పాటు

చేర్యాల సభలో సిఎం కెసిఆర్

చేర్యాల,నవంబర్18(మరో ఉదయం):

సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజల గతి, బతుకు బచ్చన్నపేట చెరువోలెనే ఉండేదని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై.. భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'చేర్యాల బాగా చైతన్యం ఉన్న గడ్డ. చేర్యాల నాకు ఇష్టమని రాజేశ్వర్‌రెడ్డి చెప్పిండు. నింజనే నాకు ఇష్టం. మీకు తెల్వది. ఇక్కడ గుడిలో నా క్లాస్‌మేట్లు రారా..పోరా అని పిలుచుకునేటోళ్లే కొన్ని వందలమంది ఈ ప్రాంతంలో ఉన్నరు. లద్దునూరు, మద్దునూరులో, తరిగొప్పులలో ఎంతోమంది ఉన్నరు. వాళ్లంతాకు నా ప్రాణమిత్రులు' అని సీఎం కేసీఆర్ తెలిపారు. నేను సిద్ధిపేటలో ఇంటర్మీడియట్ చదుకునేటప్పుడు చేర్యాలలో హిందీ చెప్పే సార్ ఉండే. సైకిల్ మీద రోజు వచ్చిపోతుండేవాడిని. సైకిల్ మీద రోజు చేర్యాలకు సిద్దిపేట నుంచి వచ్చి హిందీ నేర్చుకొని పోయిన.

మిగతా 2 లో

నేడు రాష్ట్రానికి రానున్న ప్రియాంక గాంధీ

హైదరాబాద్,నవంబర్18 (మరో ఉదయం):

3 లో

బెల్లంపల్లి,చెన్నూరుల్లో

కాంగ్రెస్ జెండా ఎగరాలి

-బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలి

-మేడిగడ్డతో కోట్లు మింగిన కెసిఆర్

-ధరణికి ముందు రైతుబంధు ఎలా ఇచ్చారో చెప్పాలి

-కాంగ్రెస్ ప్రచార సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు

2 లో

కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ

ఉగ్రవాదం

నేరాల్లో రాజస్థాన్‌కు అగ్రస్థానం

ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు

భరత్‌పుర్,నవంబర్18(మరో ఉదయం):

❷

ముధోల్ లో

దత్తత తీసుకుంటా

ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి

ముధోల్ లో దత్తత తీసుకుంటాను

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదు

మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమే

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్18 (మరో ఉదయం):

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదని.. అవన్నీ ఒకటేననీ.. ఆ కూటమి తెలంగాణలో మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమవుతాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు.ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి ఎక్కువ అయిపోయిందని అన్నారు.

మిగతా 2 లో

కాంగ్రెస్ బిజెపిలకు ఓటు వేస్తే కామారెడ్డి

అంధకారమే

కెసిఆర్ గెలిస్తే కామారెడ్డి అభివృద్ధిలో ముందంజలో ఉంటుంది.

ప్రతిపక్షాలు కల్లబొల్లి మోసం మాటలు నమ్మితే అసలుకే మోసం.

కామారెడ్డి న్యూస్ మరో ఉదయం18 నవంబర్

కామారెడ్డి అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించి కామారెడ్డి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి నియోజకవర్గం అన్నారు ఆగం కాకండి ఒక్కసారి ఆగమైతే ఐదు సంవత్సరాలు ఆరు నెలలకు ముఖ్యమంత్రి మారుతారని   పెద్ద మల్లారెడ్డి కాచాపూర్ బిబిపేట్ జనగామ గ్రామాలలో బిక్నూర్ మండలంలో రోడ్ షోలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు గ్రామస్తులు బోనాలతో డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శనివారం ఐటి శాఖ ప్రతి పక్షాలపై నిప్పులు చెరిగారు మరియు రాష్ట్రంలో మూడోసారి టిఆర్ఎస్ గెలుపొంది ముఖ్యమంత్రి కేసీఆర్ పదవి బాధ్యతలు చేపడతారని కామారెడ్డిలో కామారెడ్డి రూపురేఖలు మార్చుతామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు గతంలో కరెంటు కష్టాలు ఏ విధంగా ఉండే ప్రజలు ఆలోచించాలన్నారు గతంలో ఇంత వరి ధాన్యం పండుతుండే నా అని ప్రశ్నించారు గత రెండుసార్లు గెలిచిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు బీడీ కార్మికులకు కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్ లు కెసిఆర్ అన్నారు కలిసి వచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు ఇచ్చిన చందాగా   కామారెడ్డికి కేసీఆర్ వస్తుండన్నారు మోడీ పెంచిన ధరను కెసిఆర్ తగ్గిస్తుండన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గంప గోవర్ధన్ జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ ఎంపిటిసిలు వార్డు మెంబర్ తదిరులు పాల్గొన్నారు

జనసేన, టీడీపీ సారధ్యంలో

'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'..

రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై రెండ్రోజులపాటు ఆందోళన

ట్విట్టర్ వేదికగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు

2 లో

కొత్త రూపం దాల్చి మళ్లీ

విజృంభించనున్న కరోనా!!

న్యూఢిల్లీ,నవంబర్18(మరో ఉదయం):



కరోనా వైరస్.. రెండేళ్లు ప్రపంచాన్ని గడగడలాడించింది. లక్షల్లో ప్రాణాలను బలి తీసుకున్న ఈ వైరస్ కొత్త రూపం దాల్చి మళ్లీ విజృంభించేందుకు సిద్దంగా ఉంది. ఇప్పటికే ఓమిక్రాన్ వెరియంట్ ఉత్పవరివరతనమైన బీఏ 2.86 లేదా పిరోలా రూపంలో కోవిడ్ 19 బ్రిటన్‌లో వ్యాపించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని ప్రభావం భారత్‌పై కూడా పడనుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కోవిడ్ కొత్త వెరియంట్ వల్ల తీవ్ర స్థాయిలో ప్రమాదం ఉండకపోవచ్చు కానీ.. ఈ వ్యాధి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. కోవిడ్-19 సోకిన వారిలో రుచి రుచి, వాసన కోల్పోవడం ప్రధాన లక్షణం. అయితే ఈ కొత్త వెరియంట్ బీఏ 2.86 లేదా పిరోలా సోకిన వారిలో అతిసారం, అలసట, నొప్పి, అధిక జ్వరం, ముక్క కారటం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని, దీని ప్రభావం ముందుగా ముఖంపై పడుతుందని వైద్యులు చెబుతున్నారు. కళ్లలో మంట, చర్మంపై దుద్దుర్లు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ వైరస్ శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని అంటున్నారు. బీఏ 2.86 లేదా పిరోలా రూపంలో ఓమిక్రాన్ వెరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుందని, కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ వెల్లడించింది. దీంతో ఈ వ్యాధిని ఎదుర్కొనేందుకు టీకాల ప్రచారాన్ని యూకే ప్రభుత్వం ముమ్మరం చేసింది. ముఖ్యంగా వృద్దులు, పిల్లలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై యూకే హెల్త్ సెక్యూరిటీ దృష్టి పెట్టింది.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

సంపాదకీయం

తెలంగాణలో దొరహంకారంపై చర్చ !

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరవాత....తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలన తరవాత మూడోమారు వస్తున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ఇప్పుడు అనేక అంశాలు ప్రచారంలో చర్చకు వస్తున్నాయి. అనేకానేక హామీలు..చేసిన అభివృద్ధి.. బంగారు తెలంగాణ, ధరణి, కరెంట్ ఇలా ప్రచారంలో ఈ అంశాలు ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది పక్కన పెడితే.. ఇవే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా మారాయి. కెసిఆర్ గడీల పాలన, నిరంకుశ పాలన, అవినీతి, కుటుంబ పాలన అన్నవి ఇప్పుడు ప్రధాన ప్రచారాంశాలుగా తెలంగాణ ఎన్నికల సమరంలో శరాల్లా దూసుకు వస్తున్నాయి. ఈ అంశాలపైనే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తెలంగాణ రక్తంలో ఆత్మాభిమానం అన్నది చాలా ఎక్కువపాళ్లు ఉంటుంది. దేన్నయినా సహిస్తారు కానీ.. ఆత్మాభిమానం దెబ్బతింటే సహించరు. తెలంగాణ ఉద్యమానికి అదే పునాది. అదే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశంగా మారుతోంది. ఆత్మగౌరవ నినాదం ప్రధానంగా ముందుకు వస్తోంది. కెసిఆర్ ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ప్రజల్లో ఆత్మాభిమానం అన్నది చర్చగా మారింది. కుటుంబ పాలన, అహంకారం అన్నవి ప్రజల్లో చర్చగా మారాయి. కెసిఆర్ చేస్తున్న సంక్షేమపథకాలు ఆయన ఇంట్లోనుంచి డబ్బు ఖర్చు పెట్టి చేస్తున్నవి కాదు. దీనికితోడు అప్పులు తెచ్చి అభివృద్ధి పేరుతో దుబారా చేస్తున్నారు. కాళేశ్వరం లక్ష్యం నెరవేరలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే నిరుద్యోగుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కష్టాలు తీరకపోగా మరింత పెరిగినాయి. యువతకు ఉపాధి దొరకడం కష్టంగా మారింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్య నిర్లక్ష్యానికి గురికావడంతో స్కూళ్లు మూతపడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే మూతపడేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు లేవు. చదువు చెప్పే ఆచార్యులు లేరు. సర్కారు ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వ వైద్యం కూడా అధ్వానంగా మారి ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ విపరీతంగా పెరిగింది. ప్రైవేట్ స్కూళ్లు కావచ్చు.. ఆస్పత్రులు కావచ్చు ..వాటి మీద సర్కారు నియంత్రణ లేదు. చెరువుల ఆక్రమణలు పెరిగాయి. మిషన్ కాకతీయ పేరు చెప్పి కోట్లు వృధా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛోటా మోటా లీడర్ల భూ ఆక్రమణలు, దందాలకు అంతే లేకుండా పోయింది. మిషన్ కాకతీయ అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఆదాయ వనరుగా మారగా భూకబ్జాలకు దగ్గర దారిగా మారింది. రియల్ ఎస్టేట్ మీద ప్రభుత్వ పెద్దల దృష్టి ఉండడంతో సామాన్యుల భూములు చేతులు మారుతున్నాయి. భూమిలేని పేదల సంఖ్య రాష్ట్రంలో పెరుగుతున్నది. భూమిని నమ్ముకున్న వారిని మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం ఉమ్మడి ఆస్తులుగా భావించే భూములను ప్రైవేటు పరం చేస్తున్నది. మైనింగ్ పేరిట గుట్టలు నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఉపాధి లేకపోవడంతో ముఖ్యంగా పట్టణాలకు వలసలు పెరిగాయి. ఇస్తాంబుల్, డల్లాస్ చేస్తానంటూ ఆర్భాటాలు ప్రకటించిన కెసిఆర్ వాటి మాట ఎత్తడం లేదు. బంగారు తెలంగాణ కేవలం నినాదంగానే మిగిలింది. ప్రభుత్వ పెద్దలు ఈ నినాదం చేస్తున్నపుడల్లా, సామాన్యులు ముక్కుమీద వేసేలసుకుని చూస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో మెరుగైన పాలన ఉంటుందని ప్రజలు ఆశించారు. అయినా నిరంతరం మభ్య పెట్టడమే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప మార్పు కానరావడం లేదు. సరికదా కాంగ్రెస్ వస్తే అంతా ఆగం అవుతుందని కెసిఆర్ కుటుంబ ప్రచారంలో దుష్ప్రచారం చేస్తోంది. ప్రభుత్వ పనితీరు మెరుగుపరచడంలో, అవినీతికి దూరంగా ఉండడంలో కెసిఆర్ నాయకత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం విపరీతంగా ఉంది. ఏటా దాదాపు 3 శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. అయినా కూడా ఉద్యోగాల భర్తీ జరగలేదు. కానీ లక్షన్నర ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. ఇలా కూడా గోబెల్స్ ప్రచారం చేయడం నిరుద్యోగ యువత జీర్ణించుకోలేక పోతున్నది. ఇకపోతే పబ్లిక్‌సర్వీస్ కమిషన్ వ్యవహారంలో డొంకతిరుగుడు సమాధానాలతో నిరుద్యోగులను నిండా ముంచారు. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు పెరిగినా..ఒక సాధారణ పౌరుడికి కావాల్సిన సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. క్షేత్రస్థాయిలో గతంలో ఎప్పుడూ లేనంతగా అవినీతి పెరిగింది. లంచం లేనిదే ఏ పనీ కావడం లేదు. ధరణి పేరుతో ఇప్పుడు రైతులు జిల్లాలు లేదా రాజధానికి రావాల్సి వస్తున్నది. క్షేత్రస్థాయిలో పనిచేసేవారు లేరు, కనీసం చెప్పేవారు లేరు. తెలంగాణలో కొత్తగా 60 దాక మండలాలు ఏర్పడ్డాయి. మొత్తానికి ఇప్పుడు 620 వరకు ఉన్నాయి. కానీ, మండల ఆఫీసులకు భవనాలు లేవు. ఆఫీసులు ఉన్నా ఉద్యోగులు లేరు. ఉద్యోగులు ఉన్నా వారికి తగిన పని లేదు. పథకాల అమలు ఎమ్మెల్యేలే నిర్ణయిస్తుంటే ఇక ఉద్యోగులు చేసేది ఏమీ ఉండదు. కొత్తగా జిల్లాలు ఏర్పాటు అయినా జిల్లా స్థాయి అధికారులు అన్ని శాఖలలో లేరు. ప్రజలతో నేరుగా పని చేయాల్సిన రెవెన్యూ, వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఇదివరకు జిల్లా కలెక్టరు కేంద్రంగా ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులో ఉండేది. సామాన్యులకు ప్రభుత్వ ఆఫీసులు దూరం అయినాయి. పాలనలో పారదర్శకత లోపించింది. పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో అనుసరించిన విధానాలు కూడా పారదర్శకం గా లేవు. ప్రజలకు దూరంగా తెలంగాణ ప్రభుత్వ పాలన ఉండడం అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాలన అందిస్తే ఇవన్నీ చర్చకు వచ్చేవి కావు. అందుకే కెసిఆర్ ఏం చేశారన్నదానికన్నా.. కెసిఆర్ పాలనలో అవినీతి, అహంకార పూరిత నిర్ణయాలే ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. వీటినే కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుని ప్రచారంలో దూసుకుని పోతోంది.అయితే ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది 30న జరిగే ఎన్నికల తరవాత వచ్చే ఫలితాలను బట్టి తెలుసుకోవచ్చు.

బిజెపి సకలజనుల సౌభాగ్య నినాదం పేరుతో
మేనిఫెస్టో ప్రకటన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,నవంబర్18 (మరో ఉదయం):

తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరుతో బీజేపీ మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అమిత్ షా హైదరాబాద్‌లో శనివారం రాత్రి 'మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా ' పేరుతో కీలక అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రధానంగా 10 అంశాల కార్యాచరణతో దీన్ని రూపొందించారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలను పొందు పరిచారు. బీసీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించారు. మహిళలకు 10 లక్షల ఉద్యోగాల కల్పన, కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరో 10 రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ తమ మేనిఫెస్టో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో బీజేపీ మేనిఫెస్టో విడుదలైంది. ఈ సందర్భంగా తెలంగాణను ప్రగతిపథంలో నడిపేందుకు 10 అంశాల కార్యాచరణను బీజేపీ నేతలు ప్రకటించారు. ధరణి స్థానంలో మీ భూమి యాప్ అందుబాటులోకి తెస్తామని.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ, రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై విచారణకు కమిషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో తెలిపారు.మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ధరణి స్థానంలో మీ భూమి యాప్, గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ ఏర్పాటు,ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు,బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై విచారణకు కమిటీ,4 శాతం ముస్లింల రిజర్వేషన్ల రద్దు,ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాకు కమిటీ,ఎస్సీల వర్గీకరణకు సహకారం,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు,ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రూ.2,500 సాయం,వరికి రూ.3,100 మద్దతు ధర,ఆసక్తిగల రైతులకు ఉచితంగా దేశీయ ఆవుల పంపిణీ, నిజామాబాద్ లో టర్మరిక్ సిటీ అభివృద్ధి, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు,నవజాత

బాలికలకు ఫిక్స్‌డ్ డిపాజిట్,ఉజ్వల పథకం లబ్ధిదారులకు 4 ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి వాటిని ప్రకటించారు. కేంద్రం తరహాలోనే 6 నెలలకోసారి ఉద్యోగాల భర్తీ, గ్రూప్ - 1, 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ, ఇచా కోటా, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు 6 నెలల్లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధులకు ఉచితంగా కాశీ, అయోధ్య యాత్ర, జాతీయ స్థాయిలో మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వహణ వంటివి కూడా చేర్చారు. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం, బైరాన్పల్లి, పరకాల ఊచకోతను స్మరించుకుంటూ ఆగస్ట్ 27న 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం' నిర్వహణ చేస్తామన్నారు. ల్గ÷తులకు ఎరువుల సబ్సిడీతో (ఎకరాకు రూ.18 వేలు) పాటు రూ.2,500 ఇన్ పుట్ అసిస్టెన్స్, పీఎం ఫసల్ బీమా యోజన కింద రైతులకు ఉచిత పంట బీమా కూడా ప్రకటించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏడాదికి రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య కవరేజీ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఏడాదికోసారి ఉచిత వైద్య పరీక్షలు. జిల్లా స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులకు ప్రోత్సాహం. సింగరేణి ఉద్యోగులకు ఆదాయ పన్ను రీయింబర్స్ మెంట్, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ,ఎస్సీ వర్గీకరణకు సహకారం, 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు వంటి కీలక అంశాలను కూడా చేర్చారు. అంతకుముందు తెలంగాణలో అమిత్ షా ప్రచారం నిర్వహించారు. గద్వాల తదితర ప్రాంతాల్లో ప్రచారం చేసి బిజెపిని గెలిపించాలని కోరారు.

జనసేన, టీడీపీ సారథ్యంలో
'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'..

మొదటిపేజీ తరువాయి

అమరావతి,నవంబర్18(మరో ఉదయం):

తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీలు ఐక్యంగా ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి పోరాటానికి దిగాయి. తొలిగా రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై శని, ఆదివారాల్లో రెండ్రోజులపాటు ఆందోళన చేపట్టాలని నిర్ణయించాయి.. ఇందులో భాగంగా ధ్వంసమైన రోడ్ల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం, అధికారులకు రోడ్ల దుస్థితిపై వినతి పత్రాలు అందించాలని ఉభయపార్టీలు నిర్ణయించాయి. 18,19 తేదీలలో రోడ్ల దుస్థితిపై ఆందోళనలు చేపట్టనున్న టీడీపీ - జనసేన జేఏసీ.. 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. రెండు పార్టీల శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా ఉమ్మడి ఆందోళనలకు నాయకత్వాలు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా కదిలితే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని ఈ ఆలోచన చేశామని, వరుస క్రమంలో వివిధ సమస్యలపై ఆందోళనలు చేపడతామని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి. గుంతలు పడ్డ రోడ్లు.. ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రజలు పడుతోన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ సోషల్ మీడియా క్యాంపెయిన్ కూడా చేయాలని నిర్ణయించారు.. చ%+బత్ష్ఝుశ్రీఝు=ఘుయిఝుపాూ, చఔప్ట్రవాూాఘ్వంఝ్ఝుస్త్రుఅ% హ్యాష్ ట్యాగులతో సోషల్ మీడియా వేదికగా టీడీపీ - జనసేన ప్రచారం చేయనుంది.. కాగా, ఇప్పటికే రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాలతో పాటు.. నియోజకవర్గాల స్థాయిలోనూ టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడి సమావేశాలు నిర్వహించి ప్రజాపోరాటాలపై నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' కార్యక్రమాల గురించి పోస్ట్ చేశారు. జనసేన, టీడీపీ పార్టీల ఉమ్మడి సారథ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ట్విట్టర్ పోస్ట్‌లో 'జనసేన, టీడీపీ నేతలు కార్యకర్తల్లారా! గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు? అందుకే 2023 నవంబర్ 18, 19 తేదీలలో రోడ్లపైకి రండి.' అని పవన్ పేర్కొన్నారు.

బెల్లంపల్లి,చెన్నూరుల్లో
కాంగ్రెస్ జెండా ఎగరాలి

మొదటిపేజీ తరువాయి

మంచిర్యాల,నవంబర్11(మరో ఉదయం):

ఇటు బెల్లంపల్లిలో, అటు చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలని, వారి దుర్మార్గాలకు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయ భేరి యాత్రలో భాగంగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, 2004లోనే ఉచిత విద్యుత్ అందించింది తమ పార్టీ అన్నారు. ధరణి లేకపోతే రైతుల భూములు పోతాయని సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ధరణి వెబ్ సైట్ రాకముందు రైతు బంధు నగదు రైతుల ఖాతాల్లో ఎలా పడ్డాయో చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 30,500 కోట్లతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు కు 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అంటూ మండిపడ్డారు...బెల్లంపల్లి సభకు హాజరైన ఈ జన ప్రవాహాన్ని చూస్తోంటే గోదావరి నది ఈ మైదానంలో ప్రవాహించినట్లుంది అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే పేరు కాకా వెంకటస్వామి. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులన్నారు. గడ్డం వినోద్, వివేక్ లను అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని ఓటర్లను రేవంత్ కోరారు. ఆదిలాబాద్ ఆత్మగౌరవం పెరగాలంటే ఈ ఇద్దర్నీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇసుక మీద ప్రాజెక్టులు కట్టిన ఘనుడు అంటూ తెలంగాణ సీఎంపై రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు. ఇప్పుడు చూస్తే మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని.. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'దుర్గం దుర్మార్గాల గురించి తెలంగాణతో పాటు దేశమంతా తెలుసునని, అలాంటి వ్యక్తిని గెలిపించాలని సీఎం కేసీఆర్ చెబుతుండు. అసలు చెన్నూరు ఎమ్మెల్యేకు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయి? సింగరేణి ఉద్యోగాలు, భూముల్ని బీఆర్ఎస్ నేతలు అమ్ముకోలేదా? అలాంటి వారినా కేసీఆర్ గెలిపించాలనేది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తాం' అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ కు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతాం. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తుండు. అయితే ధరణి రాకముందు 2018లో కేసీఆర్ రైతు బంధు ఎలా ఇచ్చారు?. ధరణి కంటే మెరుగైన టెక్నాలజీని కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచినట్లే... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. కాంగ్రెస్ గెలువుతోనే ఆదిలాబాద్, రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని' టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లి, రామగుండంలలో నిర్వహించిన భారీ బహిరంగసభల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రాణహిత-చేవెళ్ల నిర్మాణం కాకా వెంకటస్వామి కల అని, ఆయన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదన పెట్టారని, ఆయన ఆలోచనతోనే తుమ్మడి హెట్టి వద్ద ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని అన్నారు. కేసీఆర్ ఆ ప్రాజెక్టు ఎ÷-లాన్ మార్చి లక్ష కోట్ల ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ పోరాటంలోనూ కాకా వెంటకస్వామి కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. 2004లో కరీంనగర్ కు సోనియాగాంధీ వచ్చినప్పుడు తెలంగాణ ఇస్తామని ప్రకటన చేయించింది కూడా కాక వెంకటస్వామేనని గుర్తు చేశారు. ఆ కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అండగానే ఉంటూ వస్తోందని అన్నారు. ఇక్కడి ప్రతి కుటుంబంతో ఆ కుటుంబానికి అనుబంధం ఉన్నదన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఓ దుర్మార్గుడని, ఆయన కండ్లకు ఖాళీ భూమి కనిపించొద్దు.. అందమైన ఆడపిల్ల కనిపించొద్దని అన్నారు. దుర్గం దుర్మార్గాల గురించి ఇక్కడి ఆడపిల్లలే బయటికి వచ్చి చెప్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టాల్సిన కేసీఆర్.. మళ్లీ గెలిపించుమని ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చారన్ని ÷ర్ అయ్యారు.

మొదటిపేజీ తరువాయి

బిఆర్‌ఎస్ గెలుపుతోనే
అభివృద్ధి సాధ్యం

హిందీ విశారద నేను పాస్ అయ్యింది చేర్యాల నుంచే. ఇది చాలామందికి తెలియదు. చేర్యాల సార్ దగ్గర చదువుకొనే.. పాస్ అయ్యాను. అందుకే నాకు బయటకుపోతే హిందీ మాట్లడతుంది. అందరి లెక్క పరేషాన్ కాను. హిందీలో మాట్లాడమంటే గంటలో మాట్లాడుతనేను. అది చేర్యాలపెట్టిన భిక్షనే. చేర్యాల ఒకప్పుడు సమితి ఉండే. నియోజకవర్గం ఉండేది. ఆ వెలితి కొద్దిగా కనిపిస్తుంది. బాధతో ఉన్నరు. అందుకే రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నరు. మీరు రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించండి.. నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ చేయించి బ్రహ్మాండంగా ప్రారంభం చేస్తాం' అని హామీ ఇచ్చారు సీఎం కేసీఆర్. రాజేశ్వర్‌రెడ్డి చాలా తెలివికల్లోడు. ఉన్నత విద్యావంతుడు. కమ్యూనిస్ట్ పార్టీల్లో పనిచేసినోడు. ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నోడు. కానీ గింత హుషారున్నడి నాకు తెల్వది. చేర్యాలకాడ ఓ సభ పెడితే సరిపోతదన్నడు. ఈడికచ్చినంక మందిలో నిలబెట్టి ఈ కాలేజీ కావాలని.. ఆ కాలేజీ కావాలని.. దొడ్లెకు వచ్చిన గోద పెండపెట్టదా? అన్నట్టు.. తప్పించుకోరాదు కదా? మందిలో నిలబెట్టి ఇవన్నీ ఇస్తవా లేదా? ఏం చేయాలి నేనిప్పుడు మరి? ఆయన అడుగుతున్నడు. రాజేశ్వర్‌రెడ్డి గన్ని కాలేజీ కేసీఆర్‌ను అడిగిండంటే రాజేశ్వర్‌రెడ్డికి ఆ ధైర్యం ఎక్కడిది? ఆయనకు తెలుసు తెలంగాణ గవర్నమెంట్ ఏందీ.. కథేంది అన్నీ తెలుసు. పదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్నడు. రోజు నా ఇంట్లనే ఉంటడు. కాబట్టి ప్రభుత్వం ఏం నడుస్తున్నదో ఆయనకు తెలిసింది. తెలంగాణలో ఇవాళ ఈ శక్తి ఉన్నది. 33 మెడికల్ కాలేజీలు పెట్టే శక్తి వచ్చింది. అనేక ఇంజినీరింగ్ కాలేజీలు పెట్టేశక్తి వచ్చింది. అనేక రకాలుగా ప్రభుత్వం దగ్గర ధనముంది. కాబట్టి ఆ ధైర్యం వచ్చింది.. అడుగుతున్నడు. అదే సమైక్య రాష్ట్రంలో మన గతి ఎంట్ల ఉండే.. బచ్చన్నపేట చెరువోలెనే మన బతుకు' అన్నారు. రాజేశ్వర్‌రెడ్డి పనిమంతుడు. ఆయన సేవలు రేపు అందుకుంటరు. మళ్లీ మీరే అంటరు.. గర్వంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మించి పని చేసే తెలివితేటలు ఉన్నయ్. అందుకే యాదన్నకు చెప్పిన.. కేబినెట్ ర్యాంకుతో ఆర్టీసీ చైర్మన్ పెద్దమనిషిగా ఉండు. నీ గౌరవానికి తక్కువ కావొద్దని చెప్పిన. నా మాట మన్నించి గౌరవించిండు. రాజేశ్వర్‌రెడ్డికి సపోర్ట్ చేసిండు. నేను యాదగిరిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నా. పెద్దలు పొన్నాల లక్ష్మయ్య వచ్చి రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఆయనకు కూడా ధన్యవాదాలు మనందరి తెలుపుతున్నా. రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే చేర్యాల రెవెన్యూ డివిజన్‌తో పాటు ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది. ఎవడైనా వస్తడు. ఇక్కడ రోడ్డు డబుల్ అవుతుంది' తెలిపారు. చేర్యాల దండి దూరమేమి కాదు. దుద్దెడకు సిద్దిపేట ఎంతనో ఇది కూడా అంతే.. ఇక్కడ ఇబ్బందేం లేదు. ఇక్కడ ఇన్‌స్టిట్యూషన్స్ పెడితే సక్సెస్ అవుతయ్. కారు గుర్తుకు ఓటేసి పెద్ద మెజారిటీతో రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి. ఇవాళ మనసుకు తృప్తి ఉంది నాకు. పాత జాగలకు వచ్చిన ఒకటి. హెలీకాప్టర్‌లో రాలేదు. హెలీకాప్టర్‌లో వస్తే గన్‌మెన్ టైమ్ చూపిస్తడు పోవాలని. కుజార్తంగా నాలుగు మాటలు మాట్లడుకునేటట్టు అయ్యింది. చేర్యాలకు వస్తే సొంత ఊరికి వచ్చినట్లు అనిపించింది. మంచిగా ఆనందంగా మాట్లాడుకున్నం. మల్లన్న సాగర్ 50 టీఎంసీల ప్రాజెక్టు నిండుకుండలా మన నెత్తిమీదనే ఉన్నది. టప్పాస్‌పల్లి రిజర్వాయర్‌కు రూ.350కోట్లు మంజూరు చేశాం. ఆ కాలువ, పైప్‌లైన్ పూర్తవుతుంది. అది పూర్తయితే బ్రహ్మాండంగా నీళ్లు వస్తయ్. చేర్యాల ఏరియాలో కరువు అనేది అడుగుపెట్టకుండా కంట్రోల్ చేసే బాధ్యత నాది. దేవాదుల వస్తుంది. రంగనాయక సాగర్ నీళ్లు ధూళిమిట్టకు వస్తున్నయ్. అదేవిధంగా మల్లన్నసాగర్ నుంచి వస్తయ్. మొత్తం నీళ్లే నీళ్లు ఉండే పరిస్థితి చేర్యాలకు రాబోతున్నది' అని వివరించారు సీఎం కేసీఆర్.

మొదటిపేజీ తరువాయి

ముధోల్ లో
దత్తత తీసుకుంటా

నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్థానిక అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. యువతకు ఆవేశం ఉండాలని.. ఓటును ఆలోచించి వేయాలని సూచించారు. బీజేపీ భైంసాను మైసాగా మార్చే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి మతవిద్వేశాలు రెచ్చగొడుతూ తెలంగాణ రాష్ట్రాన్నే భైంసా ప్రాంతంగా మార్చాలని కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ముధోల్?కు రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన నగదు మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నాయని.. బీజేపీ దానికి వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మళ్లీ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని మోదీ మద్దతు ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ భయపడుతోందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు తనని జైల్లో ఉంచారని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ రూ.5 లక్షల కోట్లు అప్పులు చేశారని.. తల ఒక్కరి మీద సుమారు రూ.లక్షా ఇరవై వేలు అప్పు పెట్టారని బండి సంజయ్ అన్నారు. కేంద్రం నిధులు ఇస్తే.. ప్రచారం మాత్రం సీఎం కేసీఆర్ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 9 ఏళ్లల్లో అభివృద్ధి పనులు చేశామని కేసీఆర్ ఎక్కడైనా చెప్పారా అని నిలదీశారు. కేసీఆర్ చెప్పుకునేందుకు ఏమీ లేక కేవలం విపక్షాలను తిడుతున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల విషయంలో కేసీఆర్ అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఖతం అయిందని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతి చేస్తారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి... దత్తత తీసుకుంటాను. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు నన్ను జైల్లో ఉంచారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదు.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని అన్నారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఆరు స్కీమ్‌లు, అరడజను ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?లోకి వెళ్లిపోతారాని.. అలా వెళ్లకుండా ఉండగలరా అని ప్రశ్నించారు.

మార్పు కోసం ...
మారో ఉదయం

చేవెళ్ల ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి

-మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే

-తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు ఉరితాడును ముద్దాడాల్సి అయిన పరిస్థితి వస్తుంది.

కాంగ్రెస్ పార్టీకిని ఒక్కసారి గెలిపించండి నిరుద్యోగులకు అండగా ఉంటుంది.

-ముందస్తుగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.

-ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీమ్ భరత్

చేవెళ్ల, నవంబర్18(మరో ఉదయం):

ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగులు ఉరికొయ్యను ముద్దాడాల్సిన పరిస్థితి వస్తుందని ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి నిరుద్యోగులకు అండగా ఉంటుందని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి చూడండి మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల జాబులను ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముందస్తుగానే ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేశామని ప్రజలు ఒక్కసారి ఆలోచించండి అన్నారు. చదువుకున్న విద్యావంతులు మేధావులు ప్రభుత్వ ఉద్యోగులు రైతులు నిరుద్యోగులు ఒక్కసారి ఆలోచించండి గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ కల్పన స్కిల్ డెవలప్మెంట్ లాంటివి ట్రైనింగ్ సెంటర్లు పెట్టి ఎంతోమంది నిరుద్యోగులకు అండగా నిలబడింది కాంగ్రెస్ పార్టీ అని ఆనాడు రైతులకు ఏమేరకు అవసరం ఉందో ఆ మేరకు ఉచితంగా 9 గంటల కరెంటు వచ్చింది కాంగ్రెస్ పార్టీ. లక్షల రూపాయల రైతుల రుణమాఫీ చేసి ఉచితంగా ఎరువుల పంపిణీ చేసి రైతులకు అండగా నిలబడింది ఆరోజు వంట గ్యాస్ 500 రూపాయల సబ్సిడీ కింద ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు చేవెళ్ల ప్రజలు ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించండి చేవెళ్ల ప్రజల నిరుద్యోగుల పక్షాన కొట్లాడుతానని ప్రతి ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి దానితోపాటు ఉద్యోగం వచ్చేంతవరకు ఉద్యోగాలు కల్పించడం వరకు నేను వారికి తోడుగా ఉంటానని భరోసానిస్తున్నానని హామీ ఇచ్చారు టిఆర్ఎస్ పార్టీ పాలనలో రైతులు ఆత్మహత్యలు ఉద్యోగాల పేపర్ లీకేజీలు ఉద్యోగాలలో కోట్ల రూపాయలకు అమ్ముకొని ఇంటర్మీడియట్ విద్యార్థులు తప్పుడు పేపర్ కరెక్షన్లో 36 మందిని చంపేసిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని అభివృద్ధి అంటే కాలేశ్వరం కాదని ప్రతి ఇంట్లో మూడు పూటలా తిని వారి ఆర్థిక స్థితిగతులు బాగున్నప్పుడే అభివృద్ధి అని కేసిఆర్ కుటుంబం అభివృద్ధి అంతా మాత్రాన తెలంగాణ అభివృద్ధి చెందినట్లు కాదని ఒక్కసారి చేవెళ్ల ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు

నేడు రాష్ట్రానికి రానున్న ప్రియాంక గాంధీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,నవంబర్18(మరో ఉదయం):

ఆదివారం రాష్ట్రానికి ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. అనంతరం తిరిగి నాందేడ్ వెళ్లనున్నారు. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఇదే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పదేళ్లు అయిన ఇంకా అక్కడ అధికారంలోకి రాకపోవడంతో.. ఈసారి ఎలాగైనా అధికారం చేపట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. ఇందులో భాగంగా జాతీయనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ), ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డిలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలల్లోకి.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఓటర్లలోకి తీసుకొని వెళుతున్నారు. ఈక్రమంలో ఓటర్లను ఆకర్షించడానికి ప్రియాంక గాంధీ ఆదివారం రాష్ట్రానికి వచ్చి రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ.. ఆదివారం ఖానాపూర్, అసిఫాబాద్లో ప్రచారం చేయనున్నారు. అదేరోజు నాందేడ్ నుంచి హెలికాప్టర్లో ఖానాపూర్ రానున్న ప్రియాంక గాంధీ.. అక్కడ గంటసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు ఆసిఫాబాద్ చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఆసిఫాబాద్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడినుంచి లంబాడా తండాలో మహిళలతో కలసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేయనున్నారు. అక్కడే గిరిజన మహిళలతో ప్రత్యేక వంటకాలు చేయడంలో పాల్గొనే అవకాశం ఉంది. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే అవకాశం కూడా ఉందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇక్కడ ప్రచారం ముగియగానే తిరిగి మధ్యాహ్నం 1 గంటకు ఆసిఫాబాద్ నుంచి నాందేడ్కు ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ వెళ్లనున్నారు.

76 ఏళ్ల స్వతంత్ర భారతం లో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు దక్కని మిర్యాలగూడ ఎమ్మెల్యే అవకాశం మిర్యాలగూడని జిల్లా గా ఏర్పాటు చేస్తాం

భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బొడ్డు వెంకన్న యాదవ్

మిర్యాలగూడ నవంబర్ 18 మరో ఉదయం ప్రతినిధి:

మిర్యాలగూడ మున్సిపల్ కాంప్లెక్స్ దగ్గర ప్రచారం నిర్వహించిన భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బొడ్డు వెంకన్న యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లయినా ఇప్పటికీ మన మిర్యాలగూడ నియోజకవర్గానికి బీసీ,ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ వర్గం నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా కాలేదు. కానీ ఈసారి మిర్యాలగూడకు కాబోయే ఎమ్మెల్యే ఖచ్చితంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ మరియు పేద అగ్రవర్ణాలను కలుపుకొని పోయే బీసీ బిడ్డే కావాలి అని ప్రజలను కోరారు మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారిని చట్టసభల్లోకి పంపించాలని కోరారు బీసీవై పార్టీ తెలంగాణలో అన్ని వర్గాల అభ్యర్థులకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించింది అన్నారు బీసీవై పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేస్తామని మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని మళ్లీ ప్రారంభిస్తామని మెడికల్ కాలేజ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని నియోజకవర్గం లో ఉన్న అత్యధిక బీసీలు ఎస్సీ ఎస్టీల ప్రత్యేక పండుగలను నిర్వహిస్తామని ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ స్టడీ హాల్ వ్యాయామ శాలలు ఏర్పాటు చేస్తామని తెలిపారు

సీఎం పోస్ట్ వద్దు..

టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతా

కార్నర్ మీటింగ్‌లలో కేటీఆర్

హైదరాబాద్,నవంబర్18(మరో ఉదయం):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికార బీఆర్ఎస్ చురుగ్గా పాల్గొంటుంది. సీఎం కేసీఆర్ ప్రతిరోజూ నాలుగు నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు హాజరవుతుండగా, మంత్రులు హరీశ్, కేటీఆర్, కవితలు పలు నియోజకవర్గాలు, కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడుతున్నారు. మంత్రి కేటీఆర్ తన తొమ్మిదిన్నరేళ్ల పాలనను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్న ఆయన మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తాను తీసుకునే శాఖ విషయమై కీలక కామెంట్స్ చేశారు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతానని కేటీఆర్ వెల్లడించారు. దీంతో సీఎం పదవి వద్దంటూ టూరిజం శాఖ కావాలని కేటీఆర్ చెప్పడం ఆశక్తి కరంగామారింది. సీఎం కేసీఆర్ కొడుకు అయి వుంది.. ఆయన బాటలో నడవాల్సిన కేటీఆర్ సీఎం పదవి కాకుండా.. టూరిజం శాఖ కావాలనడంపై సర్వత్రా ఆశక్తి కరంగా మారింది. ఆరు దశాబ్దాల్లో కాంగ్రెస్ సాధించలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం ఆరున్నరేళ్లలో సాధించిందన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలున్నాయని, పెద్దఎత్తున రిజర్వాయర్ల నిర్మాణం తర్వాత మరింత మెరుగుపడిందన్నారు. తెలంగాణలో వైద్య, ఆధ్యాత్మిక, క్రీడలు, అటవీ పర్యాటక రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ వారాంతపు విశ్రాంతి కేంద్రాలను అభివృద్ధి చేయాలి. పర్యావరణానికి హాని కలగకుండా గండిపేట, హిమాయత్‌సాగర్‌లలో కూడా పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన పరిశ్రమల సాంకేతిక-ఆర్థిక అంశాలను విశ్లేషించడానికి, బ్యాంకులతో మాట్లాడటానికి మరియు క్రెడిట్ సౌకర్యాలను పునర్నిర్మించడానికి ఒక ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి విభాగం ఏర్పాటు చేయబడింది. కాంగ్రెస్ హయాంలో తీవ్ర కరెంటు కోతలు, నీటి కష్టాలు ఉండేవి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని సమస్యలను అధిగమించి సర్వతోముఖాభివృద్ధి సాధించింది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ హీరో, బీజేపీ ఎంపీ సన్నీడియోల్ హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో గుర్తించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఫాక్స్‌కాన్ అధినేత యాంగ్‌లీ హైదరాబాద్‌ను చూసి భారత్‌లా కనిపించడం లేదన్నారు. భాగ్యనగరం సాధించిన ప్రగతికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ : తుమ్మల

ఖమ్మం జిల్లా,నవంబర్18(మరో ఉదయం) :

జల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ..“చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది. ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు. సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం” అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇన్వెర్టర్లు, జనరేటర్లకు పని

“ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు : మంత్రి హరీశ్‌రావు

నిజామాబాద్ జిల్లా,నవంబర్18(మరో ఉదయం) :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయని.. ఇన్వెర్టర్లు, జనరేటర్లు పెట్టుకోవాల్సి వస్తుందని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంజీవయ్య కాలనీలో మంత్రి హరీశ్‌రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మీడియాతో మాట్లాడుతూ..“ఎన్నికల అనగానే మూడు రోజుల పండగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు. తెలంగాణ రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేది గులాబీ జెండా వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా మారిందనేది గ్రహించాలి. ఓటు అనేది తలరాతలు మార్చేది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత చాలా మంచి కార్యక్రమాలు జరిగాయి. 200 ఉన్న పింఛన్లు వేయి చేశాడు.. ఫ్రీగా ఉన్న పెన్షన్ 2000 పెన్షన్ చేశాడు. రెండువేల పెన్షన్ 5000 చేస్తా అంటున్నాడు. కేసీఆర్ వచ్చిన తర్వాత మంచినీళ్ల కష్టాలు తీరాయి. ప్రభుత్వ ఆస్పత్రిని కేసీఆర్ వచ్చిన తర్వాత అభివృద్ధి చేశారు. కేసీఆర్ కిట్ ఇచ్చి తల్లి బిడ్డను ఇంటికాడ దించారు. నిజామాబాద్‌లో మోకాలు చిప్ప ఆపరేషన్లు చేశారు. కరోనా వచ్చిన తర్వాత అందరినీ కడుపులో పెట్టి కాపాడుకున్నాం. కరోనా ఉన్నప్పుడు గణేష్ బిగాలా కాకుండా ఇంకా ఎవరు కనబడ్డారు. ఆస్పత్రిని బాగు చేయడానికి నాతో కొట్లాడి బాగు చేశాడు. నీ కష్టం వచ్చినప్పుడు ఎవరు నీ తరఫున నిలబడ్డాడు అనేది ఆలోచించాలి. దొడ్డు బియ్యం కాకుండా.. ఇప్పటినుంచి సన్నబియ్యమే ఇస్తున్నామన్నారు. మహిళల కోసం కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్లు వచ్చాయి. ప్రస్తుతం సౌభాగ్య లక్ష్మి పథకం తెచ్చాడు. ఒక్క మంచి పని అన్న బీసేపీ నేతలు చేశారా. ముస్లింలు హిందువుల పంచాయతీ తప్ప ఒక్క మంచి పని అన్న చేశారా. పేదల కోసం బీజేపీ చేసిన మంచి పని ఒక్కటైనా ఉన్నదా..? 400 ఉన్న సిలిండర్ని 1500 చేశారు. మన ప్రభుత్వం రాగానే 400కు గ్యాస్ సిలిండర్ని ఇస్తాం. కోటి కుటుంబాలకు బీమాను ప్రవేశపెట్టబోతున్నాం. పిల్లలను చదువుకోడానికి మైనార్టీ, ఎస్సీ , ఎస్టీ, బీసీ కళాశాలలను పెట్టాం. డిగ్రీ కళాశాలను ప్రవేశపెట్టబోతున్నాం. నిజామాబాద్ నగరం నాటికి నేటికి ఎంత మారింది. ట్యాంక్ బండ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నుల పండుగగా చేసింది. కాంగ్రెస్ ఉన్నప్పుడు అన్ని ఇన్వర్టర్‌లో ఉండేవి. బెంగుళూరు పట్టణాల్లో కరెంటు లేదు.. రాహుల్, ప్రియాంక గాంధీ నమ్మి ఓట్లు వేస్తే కర్ణాటక నడిరోడ్డు మీదకు వచ్చింది. కర్నాటక రాష్ట్రం ఆగమాగం అయిపోయింది. కేసీఆర్ అంటే ఒక నమ్మకం ఒక విశ్వాసం. నిజామాబాద్ జిల్లా కేసీఆర్‌కు అండగా నిలబడిన జిల్లా. కాంగ్రెస్ నేతలు తెలంగాణ మేమే ఇచ్చినమని ఇప్పుడు మాట్లాడుతున్నారు.

భారత తొలి మహిళా ప్రధాని ఇందిర

నేడు ఆమె జయంతి సందర్భంగా..

న్యూఢిల్లీ, నవంబర్18(మరో ఉదయం):

ఇందిరా గాంధీ భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పని చేసింది. ఆమె భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూకి మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్న ప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసారు. 1964 సంవత్సరంలో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసారు. ఇందిరా ప్రియదర్శిని 1917, నవంబర్ 19 తేదీన జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ ల ఏకైక సంతానంగా అలహాబాదులోని ఆనంద్ భవన్ లో జన్మించారు. 1919లో పంజాబ్ లోని వైశాఖీ పండుగ జరుగుతున్న తరుణంలో బ్రిటిష్ వారు జలియన్ వాలా బాగ్‌లో జరిపిన మారణకాండలో కొన్ని వేలమంది బలయ్యారు. ఈ సంఘటన మోతీలాల్ హృదయాన్ని కదిలించి వేసింది. వెంటనే తన వృత్తిని వదిలిపెట్టాడు. తన వద్ద ఉన్న ఖరీదైన విదేశీ వస్తులనన్నింటినీ తగులబెట్టాడు. ఖద్దరు దుస్తులను మాత్రమే ధరించడం మొదలు పెట్టాడు. తన కుమార్తెకు కాన్వెంట్ స్కూలు మానిపించాడు. ఇలాంటి తరుణంలో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ వారి ఇంటికి వచ్చాడు. నెహ్రూతో చాలా సేపు మాట్లాడాడు. ఇందిరకు వారు మాట్లాడుకున్నది ఏమిటో అర్థం కాకపోయినా ఇంటిలో జరిగే మార్పులకు ఒక చిన్ని ప్రేక్షకురాలిగా ఉంది. అది మొదలు వారి ఇల్లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వీరులకు తమ కార్యక్రమాలను రూపొందించుకునే కేంద్రంగా మారింది. ఆమె తల్లి, తండ్రి ఇద్దరూ స్వాంతంత్ర్యం కోసం కదనరంగంలోకి దూకారు. చిన్నారి ఇందిర సైతం తన విదేశీ బొమ్మలను వదిలివేసింది. ఇప్పటి దాకా భోగ భాగ్యాలకు అలవాటు పడిన నెహ్రూలు కష్టాలను కోరి ఆహ్వానించినా ఆ కష్టాలను ధైర్యంగా ఎదురీది స్వతంత్ర భారత చరిత్రలో వారికి ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. వారి వంశానికి ఎనలేని కీర్తిని సంపాదించుకున్నారు. అలా ఇందిర తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికి పు÷-చుకుని ప్రధాని స్థాయికి ఎదిగారు.

ఫైనల్ పోరులో కీలక మార్పులు..

వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్?కు మరికొన్ని గంటలే మిగిలి ఉంది. రేపు జరగనున్న టైటిల్ పోరులో ఇండియా–ఆస్ట్రేలియా అమీతుమీ తేల్చుకోనున్నాయి. స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ కప్ కావున.. టైటిల్ గెలుచుకోవాలనే ఆశతో భారత్ ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా టైటిల్ గెలిచి వరల్డ్‌కప్ చరిత్రను పునరావృతం చేయాలని పట్టుదలతో ఉంది. ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్ కోసం టీమిండియాలో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. ఒక మార్పుతో రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. పేసర్ మహ్మద్ సిరాజ్ స్థానంలో వెటరన్ రవిచంద్రన్ అశ్విన్‌కు అవకాశమివ్వాలని టీమిండియా మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియాపై అశ్విన్‌కు మంచి రికార్డు ఉండడంతో తుది జట్టులోకి తీసుకురావాలని హెడ్‌కోచ్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఆర్.అశ్విన్ ఈ టోర్నీలో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడాడు. లీగ్ దశలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ ఆడగా.. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లు వేసిన అశ్విన్.. 34 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీశాడు. ఈ క్రమంలో మరోసారి అతడి అనుభవాన్ని ఊపయోగించుకోవాలని టీమిండియా మేనెజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముందు అశ్విన్ కూడా నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. దీంతో అతడు ఫైనల్ మ్యాచ్‌కు తుది జట్టులోకి రావడం దాదాపు ఖాయమన్పిస్తోంది.

ఫైనల్ మ్యాచ్ భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్

కీర్తికి ఒక అడుగు దూరంలో ఉన్నాము: హార్దిక్ పాండ్యా

నేడు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఇండియా–ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరు జరగనుంది. ఈ మ్యాచ్ కోసం భారత అభిమానులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్ కు ముందు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక సందేశం ఇచ్చాడు. "మేము ఇప్పటివరకు చేసిన ప్రతిదీ మా వెనుక సంవత్సరాల కృషికి క్రెడిట్. మేము ఇప్పుడు కీర్తికి ఒక అడుగు దూరంలో ఉన్నాము, మేము చిన్నప్పటి నుండి కలలుగన్న కలను నిజం చేయండి "అని పాండ్యా అన్నాడు. కప్‌ను తమ కోసం మాత్రమే కాకుండా.. బిలియన్ భారతీయ ప్రజల కోసం కప్ ను తీసుకురావాలని జట్టును కోరాడు. "కప్ ఎత్తడం మన కోసమే కాదు, మన వెనుక ఉన్న బిలియన్ల మంది ప్రజల కోసం. నా ప్రేమ, హృదయం ఎల్లప్పుడూ మీతో ఉంటుంది. ఇప్పుడు కప్పును ఇంటికి తెచ్చుకుందాం. జై హింద్" అని పాండ్యా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇదిలా ఉంటే.. హార్థిక్ పాండ్యా బంగ్లాదేశ్ మ్యాచ్ లో గాయపడిన విషయం తెలిసిందే. దీంతో అప్పటినుంచి జట్టుకు దూరంగా ఉంటున్నాడు. పాండ్యా స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

ఫైనల్ మ్యాచ్‌కు ఢిల్లీ టూ అహ్మదాబాద్ స్పెషల్ ట్రైన్

స్వదేశంలో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ అంటే ఎంత ఖర్చు పెట్టైనా స్టేడియంకు వెళ్లి చూడాల్సిందే అంటున్నారు క్రికెట్ అభిమానులు. ఈ క్రమంలో వేరే రాష్ట్రాల నుంచి అహ్మదాబాద్?కు వెళ్లేందుకు ఏది దొరికితే అందులో వెళ్తున్నారు. ఇదిలా ఉంటే.. అహ్మదాబాద్ వెళ్లేందుకు విమానయాన ఛార్జీలు విపరీతంగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఫైనల్ పోరు కోసం.. ఇప్పటికే అభిమానులు అహ్మదాబాద్ కు భారీగా చేరుకుంటున్నారు. ఇదిలా ఉంటే.. ఈరోజు నుంచి న్యూఢిల్లీ టూ అహ్మదాబాద్‌కు ప్రత్యేక రైలును నడుపుతోంది భారతీయ రైల్వే. ప్రస్తుతం విమాన టిక్కెట్ల ధరలు ఆకాశాన్నంటిన క్రమంలో క్రికెట్ అభిమానులకు రైల్వే తరలింపు బిగ్ రిలీఫ్ ఇచ్చే వార్త. అహ్మదాబాద్ వెళ్లాలంటే రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు విమాన ఛార్జీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో.. రైల్వేశాఖ కీలక నిర్ణయంతో అహ్మదాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది. కాగా, ఈ స్పెషల్ ట్రైన్ టికెట్ ధర గురించి మాట్లాడితే.. స్లీపర్‌కు రూ.620. ఫస్ట్ ఏసీ కోసం ప్రయాణికులు రూ.3490 చెల్లించాల్సి ఉంటుంది. ఇది కాకుండా.. 3 %ూజ% ఎకానమీ, 3 %ూజ% సీట్ల ధర రూ.1525, రూ.1665గా ఉంది. ఈ స్పెషల్ ట్రైన్ ఈరోజు సాయంత్రం ఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు బయలుదేరుతుంది. రేపు ఉదయం అక్కడికి చేరుకుంటుంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం ఈ రైలు మధ్యాహ్నం 2.30 గంటలకు మళ్లీ ఢిల్లీకి బయలుదేరుతుంది. దీంతోపాటు ముంబై నుంచి అహ్మదాబాద్ మధ్య మూడు స్పెషల్ ట్రైన్లను నడుపుతోంది భారతీయ రైల్వే.

SPORT NEWS

ట్రోఫీతో ఫోజులిచ్చిన రోహిత్-కమిన్స్..

వన్డే ప్రపంచకప్ చివరి మ్యాచ్ ఆదివారం, నవంబర్ 19న జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యేకంగా ఉంచేందుకు ఐసీసీ, బీసీసీఐ పక్కా ప్లాన్‌తో ముగింపు వేడుకలు సిద్ధం చేస్తున్నాయి. ఈమేరకు ఇప్పటికే ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. వన్డే ప్రపంచకప్ సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. అంతకుముందు శనివారం, రెండు జట్ల కెప్టెన్లు ప్రపంచ కప్ ట్రోఫీతో ఫొటోషూట్‌తో సందడి చేశారు. ఐసీసీ టోర్నీలో భాగంగా జరుగుతున్న ఈ ఫొటో షూట్ లో పలు రకాలుగా పోజులివ్వడం విశేషం. అహ్మదాబాద్‌లోని అదాలాజ్ స్టెప్‌వెల్ మెమోరియల్‌లో జరిగిన ఫొటోషూట్ ఫొటోలను %×జజ% సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేసింది. డిఫరెంట్ మూడ్‌లో వచ్చిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. ఈ ఫొటోషూట్ నిర్వహించిన అదాలాజ్ స్టెప్‌వెల్ మాన్యుమెంట్ 1498లో నిర్మించారు. ఇది గుజరాత్‌లోని అత్యుత్తమ నిర్మాణ స్మారక కట్టడాలలో ఒకటిగా నిలిచింది. ఈ స్మారక చిహ్నం 5 అంతస్తుల నిర్మాణంలో ప్రత్యేకంగా ఉంటుంది. అహ్మదాబాద్ నగర శివార్లలో ఉన్న అదాలజ్ స్టెప్‌వెల్ గుజరాత్ గొప్ప సంస్కృతికి చిహ్నంగా, ప్రధాన పర్యాటక కేంద్రంగా మారింది. వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం, నవంబర్ 19న జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

పరుగుల వర్షం కురిసే అవకాశాలు తక్కువే

12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడేందుకు టీమ్ ఇండియా ఒక్క అడుగు దూరంలోనే ఉంది. నవంబర్ 19 ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా మంచి ఫామ్‌లో ఉందని, ఆస్ట్రేలియాను ఓడించడం ఖాయమని చెబుతున్నారు. అయితే, అహ్మదాబాద్ పిచ్ ఎలా ఉంటుంది? మరి ఆ పిచ్‌పై టీమ్‌ఇండియా ముందుగా బ్యాటింగ్ చేస్తే ఎన్ని పరుగులు సాధిస్తే గెలుస్తుందనేది అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది.ప్రపంచ క్రికెట్‌లోనే అతిపెద్ద మ్యాచ్ ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ శుక్రవారం నవంబర్ 17న స్టేడియానికి చేరుకుని పిచ్‌ని పరిశీలించారు. టాస్ గెలిస్తే ఈ పిచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేయాలా లేదా బౌలింగ్ చేయాలా అనే ప్రశ్నకు ఈ జోడీ ఇప్పటికే సమాధానం కనుగొన్నారు. కానీ, వార్తా సంస్థ %ూ×% నివేదించిన ప్రకారం, ఫైనల్ కొత్త పిచ్‌పైనా లేదా ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌పైనా అనేది ప్రస్తుతం తేలలేదు. ఫైనల్‌కు పిచ్ తయారీ బాధ్యతలను బీసీసీఐ చీఫ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీకి అప్పగించారు. ఈ సమయంలో ఆయనతో పాటు బీసీసీఐ జనరల్ మేనేజర్ (దేశీయ క్రికెట్) అబే కురువిల్లా కూడా ఉన్నట్లు సమాచారం. ఈ పిచ్ నల్లమట్టితో తయారు చేశారు. సాధారణంగా నెమ్మదిగా ఉంటుంది. నివేదిక ప్రకారం, పిచ్‌పై భారీ రోలర్‌లను ఉపయోగించారు. దీంతో చివరి రోజు పిచ్ నెమ్మదించే అవకాశం ఉందని సూచించింది. అంటే ఈ మ్యాచ్ లో పరుగుల వర్షం కురిసే అవకాశాలు తక్కువేనని చెబుతున్నారు. ఇప్పుడు ఈ పిచ్‌పై మొదట బ్యాటింగ్ చేసే జట్టు గెలవాలంటే ఎంత స్కోర్ చేయాలి అనేది ప్రశ్నగా మారింది. దీనికి స్థానిక క్యూరేటర్ బదులిస్తూ, 'ఇక్కడ కొంచెం పెద్ద స్కోర్‌ను ఆశించవచ్చు. కానీ, పదేపదే హార్డ్ హిట్టింగ్ చేయలేరు. అందువల్ల తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 315 పరుగులు చేస్తే విజయం దగ్గరవుతుంది. ఎందుకంటే, ఆ తర్వాత ఛేజింగ్ అంత ఈజీ కాదంటూ క్యూరేటర్ తేల్చేశారు. అక్టోబర్ 5న ఈ మైదానంలో ప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్ జట్టును ఓడించి టోర్నీలో శుభారంభం చేసింది. ఆ తర్వాత ఇదే మైదానంలో టీమిండియా ఏకపక్షంగా 7 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత మోదీ స్టేడియంలో మరో రెండు మ్యాచ్‌లు జరిగినా.. ఏ ఒక్క మ్యాచ్‌లోనూ 300 మార్కును దాటలేకపోయింది. ఇక్కడ ఆడిన 4 మ్యాచ్‌ల్లో 286 పరుగులే అతిపెద్ద స్కోరు కాగా, ఈ లక్ష్యాన్ని ఇంగ్లండ్‌కు ఇచ్చిన ఆస్ట్రేలియా జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది.

రెస్టారెంట్‌కు ఎగబడ్డ జనం!

ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ప్రపంచ కప్ సెమీ–ఫైనల్‌లో విరాట్ కోహ్లి 50వ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాకు చెందిన ఓ రెస్టారెంట్ వినూత్న ఆఫర్ ప్రకటించింది. కోహ్లి చేసిన పరుగులకు సమానమైన డిస్కౌంట్ ఇస్తున్నట్లు రెస్టారెంట్ యాజమన్యం ప్రకటించింది. అసలే అది బిర్యానీ రెస్టారెంట్.. పైగా డిస్కౌంట్ ప్రకటించడంలో జనం ఒక్కసారిగా పోటెత్తారు. దీంతో సదరు రెస్టారెంట్ వద్ద తొక్కిసలాట వంటి పరిస్థితి ఏర్పడింది. క్రికెటర్ చేసిన పరుగులకు సమానమైన బిర్యానీపై తినుబండారాల యాజమాన్యం డిస్కౌంట్ ప్రకటించింది. కోహ్లి రికార్డు బ్రేక్ చేస్తూ 50వ సెంచరీని సాధించడంతో.. తగ్గింపు 100%కి చేరుకుంది. దీంతో చికెన్, మటన్ బిర్యానీ కస్టమర్లకు ఉచితంగా లభించింది. ఫ్రీగా భోజన ప్రియులు ఎగబడి మరీ నచ్చిన బిర్యానీని లాగించేశారు. దీంతో ఈ వార్త కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ ఘటన బుధవారం సాయంత్రం దేహత్ పోలీసు పరిధిలోని టికోని బాగ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. రెస్టారెంట్ ఆఫర్ ప్రకటించిన నిమిషాల వ్యవధిలోనే పెద్ద సంఖ్యలో కస్టమర్లు రెస్టారెంట్‌కు పోటెత్తారు. కస్టమర్లు లైన్‌లో బారులు తీరి నిలబడ్డారు. బిర్యానీ ప్లేట్‌లను పోటీపడీ మరీ లాగించేశారు. దీంతో రెస్టారెంట్ వద్ద స్వల్ప గందరగోళం ఏర్పడింది. ఊహించని డిమాండ్ రావడంతో రెస్టారెంట్‌లో బిర్యానీ కొద్ది నిమిషాల్లోనే ఖాళీ అయ్యింది. బిర్యానీ అయిపోయినట్లు రెస్టారెంట్ యాజమన్యం వెల్లడంచడంతో అప్పటి వరకూ క్యూలలో వేచిఉన్న కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంసాన్ని నివారించడానికి రెస్టారెంట్ యాజమన్యం పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు అక్కడికి చేరుకుని రెస్టారెంట్ వద్ద పెద్ద సంఖ్యలో గుమికూడిన కస్టమర్లను చెదరగొట్టారు. దీంతో అక్కడి పరిస్థితి సర్దుమనిగింది. కాగా గత బుధవారం విరాట్ కోహ్లి తన 50వ వన్డే అంతర్జాతీయ సెంచరీని సాధించిన సంగతి తెలిసిందే. దీంతో సచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును కోహ్లి అధిగమించినట్లైంది. 279వ ఇన్నింగ్స్‌లో 50వ సెంటరీ మైలురాయిని ఛేదించాడు. ప్రపంచ కప్ సెమీ–ఫైనల్‌లో కోహ్లి నా రికార్డును బద్దలు కొట్టడం సంతోషంగా ఉందంటూ సచిన్ టెండుల్కర్ ఎక్స్‌లో పోస్టు చేశాడు.

భారత్ వరల్డ్ కప్ గెలిస్తే రూ.100 కోట్లు ఇస్తా..

అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరగబోతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోసం యావత్ దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా క్రికెట్ ఫీవర్ నెలకొంది. ఏ నోట చూసినా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ గురించే వినబడుతోంది. ఇప్పటికే దేశవ్యాప్తం క్రికెట్ ఫ్యాన్స్ పలు కార్యక్రమాలను ప్రారంభించారు. తిరంగాలతో సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ కోసం ఒక్క భారతదేశమే కాకుండా, క్రికెట్‌ని ఆరాధించే అనేక దేశాలు ఎంతో ఇంట్రెస్ట్ కనబరుస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీతో పాటు ఆస్ట్రేలియన్ డిప్యూటీ పీఎం, ఇతర రాజకీయ ప్రముఖులతో పాటు బాలీవుడ్, స్పోర్ట్స్ సెలబ్రెటీలు హాజరుకాబోతున్నారు. మరోవైపు భారత మిత్రదేశం ఇజ్రాయిల్ రాయబారి ఇండియన్ టీంకు మద్దతు తెలిపారు. ఇదిలా ఉంటే మ్యాచ్‌కి కొన్ని గంటల ముందు ప్రముఖ ఆస్ట్రాలజీ కంపెనీ ఆస్ట్రోటాక్ సీఈఓ పునీత్ గుప్తా సంచలన ప్రకటన చేశారు. ఇండియా ప్రపంచకప్ గెలిస్తే తన యూజర్లకు రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. చివరిసారిగా 2011లో ఇండియా ప్రపంచకప్ గెలవడాన్ని గుర్తు చేసుకున్నారు. లింక్డ్ఇన్‌లో తన అనుభవాన్ని పంచుకున్నారు. " భారత్ చివరిసారిగా 2011లో ప్రపంచకప్ గెలిచింది. నేనను కాలేజీలో చదువుకుంటున్నాను. అది నా జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజుల్లో ఒకటి. మేము రాత్రంతా మ్యాచ్ స్ట్రాటజీపై చర్చిస్తూనే ఉన్నందున, మ్యాచ్‌కి ముందు రోజు సరిగ్గా నిద్రపోలేదు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com